



మందడం శిబిరంలో నినాదాలు చేస్తున్న రాజధాని మహిళలు

అమరావతి.. సమర భేరి

- జగన్‌పై విరుచుకుపడిన అఖిలపక్ష నేతలు
- వెలగపూడి, మందడం వేదికగా నేతల హెచ్చరికలు
- మూడు నెలల్లో సైతాను పాలన అంతం
- ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి
- 'అమరావతి సమర శంఖారావం' సభలో నేతల భరోసా

అమరావతి అన్నదాతల మహాపోరాటం గురువారానికి 1500 రోజులకు చేరింది. ఈ సందర్భంగా రాజధాని గ్రామాలైన వెలగపూడి, మందడం గ్రామాల్లో నిర్వహించిన సభలు దిగ్విజయంగా జరిగాయి. అమరావతి నిర్మాణం సాకారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని రైతులు, మహిళలు ప్రతినబూనారు. రాజధానివాసులను పట్టి పీడిస్తున్న జగన్ రాక్షస పాలనను అంతమొందిస్తామని సవాలు చేశారు. అమరావతిని నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్న జగన్, వైసీపీ పార్టీకి అఖిలపక్ష నేతలు హెచ్చరికలు చేశారు. సరిగ్గా 81 రోజుల్లో ప్రభుత్వం గాలికిపోతుందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు అండగా ఉంటుందన్న కారణంగా వామపక్ష నేతలు బీజేపీపై విరుచుకుపడ్డారు. ప్రజలందరి ఉమ్మడి శత్రువుగా పరిణమించిన జగన్‌ను గద్దె దింపేంత వరకూ తమ పోరాటం ఆగేది లేదని ఆయా పార్టీల నేతలు అమరావతి సమర శంఖం పూరించారు.



మందడం సభలో శాసనమండలి చైర్మన్ షరీఫ్‌ను సన్మానిస్తున్న టీడీపీ నేతలు, రాజధాని రైతులు, పలువురు మహిళలు, పక్కన పూలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



మందడం సభలో ప్రసంగిస్తున్న దేవినేని ఉమ, వేదికపై టీడీపీ నేతలు, వివిధ పార్టీల నాయకులు, రాజధాని రైతులు



న్యాయదేవత విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న టీడీపీ నేతలు



తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద అమరావతి ఉద్యమం 1500వ రోజు అంకెతో దీపాలు వెలిగించి అమరావతి వెలుగు కార్యక్రమం చేస్తున్న మహిళలు, రైతులు

తుళ్లూరు/గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాజధాని ఉద్యమం 1500 రోజులకు చేరుకున్న సందర్భంగా ఆయా గ్రామాల్లో గురువారం సభలు నిర్వహించారు. అమరావతి జేఏసీ నేత పువ్వాడ సుధాకర్ అధ్యక్షతన వెలగపూడి శిబిరం వద్ద మొదలైన సభలో వేలాదిమంది రైతులు, మహిళలు, దళిత, బహుజనులు పాల్గొన్నారు. తొలుత అమరావతి అమరవీరులు 277 మందికి సభలో నివాళులు అర్పించారు. ఇటీవల మృతి చెందిన దళిత జేఏసీ నేత గడ్డం మార్టిన్‌లూథర్ చిత్రపటానికి తొలుత నివాళులు అర్పించారు. అనంతరం అమరావతి ఉద్యమ నినాదభేరి చేశారు. అనంతరం ప్రాసమణి ప్రసంగంతో సభ ప్రారంభమైంది. అమరావతి ఉద్యమాన్ని, రైతులు, మహిళల త్యాగపూరిత పోరాటాన్ని తన ప్రాసలతో ఆయన శ్లాఘించారు. ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టారు. రాజధాని ఉద్యమ గాయకుడు రమణ తన పాటలతో ఆకట్టుకున్నారు. రాజధాని గ్రామాల మహిళలు పలువురు కోలాట ప్రదర్శనతో అలరించారు.

అమరావతి ఉద్యమం సువర్ణ లిఖితం..

1500 రోజులుగా అమరావతి రైతులు సాగిస్తున్న ఉద్యమం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అమరావతిలోనే జగన్ పతనం మొదలైందన్నారు. ఫ్యాక్షనిస్టులకే వణుకు పుట్టించిన వీర నారీమణులు అమరావతి మహిళలన్నారు. ఒక్కసారి పోలీసులు లేకుండా అమరావతి రా.. జగన్ మా అమరావతి మహిళలు చాలు అంటూ హెచ్చరించారన్నారు. ఒక మోసగాడు, నయవంచకుడు రాష్ట్రాన్ని నాశనం చేస్తుంటే ప్రశ్నించలేని దద్దమ్మ ఎమ్మెల్యేలు బల్లలు చరిచారని, ఇప్పుడు వారికి తగిన శాస్తి జరిగి వారినే తరుముతున్నాడన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వం మారుతుంది.. నూరు శాతం అమరావతే రాజధాని అని తేల్చి చెప్పారు. సీపీఎం నేత బాబూరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి ఆక్సిజన్ ఇస్తోందే మోదీ ప్రభుత్వమన్నారు. అమరావతి విషయంలో జగన్, మోదీలిద్దరూ నిందితులేనన్నారు. ఇరువురినీ గద్దె దించేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. పోలీసులు, లాఠీల దౌర్జన్యాలను ఢీకొని నిలబడిన అమరావతి రైతులకు మాజీ మంత్రి దేవినేని ఉమ అభినందనలు తెలిపారు. ప్రపంచ రాజధానిగా అమరావతిని చంద్రబాబు తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. అమరావతి రైతులే స్టార్ క్యాంపెయినర్లుగా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ అందరి ఉమ్మడి శత్రువుగా పరిణమించిన జగన్‌ను సాగనంపడానికి కలిసి కట్టుగా పోరాడాలన్నారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం మూడు రాజధానుల బిల్లును మండలిలో నిలువరించి జగన్ కుట్రను భగ్నం చేశామన్నారు. హిందూ మహాసభ సభ్యుడు వెలగపూడి గోపాలకృష్ణ మాట్లాడుతూ 81 రోజుల సమయమే మిగిలి ఉందని, బీజేపీ, సీపీఐ, సీపీఎంలు సిద్ధాంతాలను పక్కనపెట్టి రాష్ట్రం కోసం కలిసి చంద్రబాబును గెలిపించాలని వేడుకున్నారు.



అమరావతి రైతులకు మద్దతు తెలుపుతున్న అఖిలపక్ష నేతలు

అమరావతిపై అసత్య ప్రచారాలు

వెలగపూడి శిబిరంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ సైకో జగన్ మీద మొట్టమొదట తిరుగుబాటు బావుటా ఎగరవేసింది అమరావతి రైతులేనన్నారు. అమరావతి భూములు నిర్మాణానికి పనికిరావని మద్రాసు ఐఐటీ ఇచ్చినట్లు ఫోర్జరీ లేఖలు చూపించి అమరావతిపై సైకో అసత్య ప్రచారాలు చేయించారన్నారు. వరద వస్తే ప్రకాశం బ్యారేజీ గేట్లు ఎత్తకుండా అమరావతిని ముంచాలని చూసిన దుర్మార్గుడన్నారు. నన్నపనేని రాజకుమారి సభలో కన్నీటి పర్యంతమయ్యారు. వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వం.. అమరావతి పునరుత్తేజం పొందుతుంది.. గెలుస్తుందన్నారు. మందడం సభలో శాసనమండల మాజీ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ మూడు రాజధానుల బిల్లును మండలిలో ఆమోదం పొందడానికి జగన్‌రెడ్డి అనేక ప్రలోభాలు చేశారన్నారు. అమరావతిని కాపాడటంలో టీడీపీ ఎమ్మెల్సీల పాత్ర ఎంతో గొప్పదన్నారు. కేవలం రాజకీయ కక్ష, చంద్రబాబు పేరు వినబడకూడదని, అమరావతిని రూపుమాపడానికి సీఎం జగన్‌రెడ్డి కుట్ర చేశారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా అదే జీవితమా అన్నంతగా ప్రభుత్వ వేధింపులు సాగాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం టీడీపీ- జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడమేనన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి పోరాటం తుది దశకు వచ్చిందన్నారు. మంచి రోజులు రాబోతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ గొర్రె కసాయిని నమ్మినట్లు మోదీ, అమిత్‌షాలను నమ్మవద్దన్నారు. దళిత జేఏసీ నేత పోతుల బాలకోటయ్య మాట్లాడుతూ తనకు ఏ రాజకీయాలు లేవని తన జాతి రాజధాని కోసం 34 శాతం భూమిలిచ్చిందని అందుకే ఉద్యమం చేస్తున్నానన్నారు. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ జగన్ అధికారంలో పోతే పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి నేత కొలికిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాయలసీమ, ఉత్తరాంధ్ర, దళిత, గిరిజన, బహుజన, మైనార్టీ, కాపు, చివరికి రెడ్లకు కూడా జగన్ ద్రోహం చేశారన్నారు. సభలో విజయవాడ పార్లమెంటు ఇన్‌చార్జి కేశినేని శివనాథ్(చిన్ని), కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, మైనార్టీ నేత ఫరూక్ షుబ్లి, బుచ్చిరామ్‌ప్రసాద్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ లీగల్ సెల్ గొట్టిపాటి రామకృష్ణ, హైకోర్టు న్యాయవాదులు చిగురుపాటి రవీంద్ర, లక్ష్మీనారాయణ, ఉమేశ్‌చంద్ర, రజని, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, ఉండవల్లి శ్రీదేవి భర్త శ్రీధర్, టీడీపీ నాయకులు నిమ్మల శేషయ్య, కనపర్తి శ్రీనివాసరావు, దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మేళం భాగ్యారావు, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్, హైకోర్టు న్యాయవాదులు మహిళా జేఏసీ నేతలు రాయపాటి శైలజ, కంభంపాటి శిరీష, దళిత జేఏసీ నేతలు పులి చిన్నా, చిలకా బసవయ్య, హైదరాబాద్ సీబీఎన్ ఫోరం అధ్యక్షుడు అమర్, అమరావతి రైతు జేఏసీ నేతలు ధనేకుల రామారావు, గొర్నేని స్వరాజ్యరావు, ఆలూరి శ్రీనివాసరావు, జమ్ముల శ్యాంకిషోర్, బెల్లంకొండ నరసింహారావు, కట్టా రాజేంద్ర, బెజవాడ రమేష్, కారుమంచి నరేంద్ర, గద్దె భాను, సత్తెనపల్లి జేఏసీ మహిళానేత ఎం. శారద పాల్గొన్నారు.



వెలగపూడి శిబిరంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ



మందడం శిబిరంలో ఐక్యతగా మద్దతు తెలుపుతున్న సీపీఐ, బీజేపీ, టీడీపీ నాయకులు

అమరావతి ఉద్యమంపై పాటల సీడీని విడుదల చేస్తున్న చిగురుపాటి తదితరులు

గణతంత్ర వేడుకలకు.. ముస్తాబు



నరసరావుపేటలో ముస్తాబైన స్టేడియం

నరసరావుపేట, జనవరి 25: గణతంత్ర దినోత్సవ వేడుకలకు సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణం ముస్తాబవుతోంది. వేడుకల నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి. కలెక్టర్ శివ శంకర్ లోతేటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనతరం పోలీసు, ఎన్‌సీసీ దళాలచే అయన గౌరవ వందనం స్వీకరిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శిస్తారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనులను ఏర్పాటు చేశారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేయనున్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వివిధ శాఖల శకటాలను ప్రదర్శించనున్నారు.

ఓటు.. అమూల్యం

- దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఓటరు దినోత్సవ సభలో కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట, జనవరి 25: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పిలుపునిచ్చారు. నరసరావుపేటలోని భవనచంద్ టౌన్ హాలులో గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభలో కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కృషి చేస్తోందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో 2.4శాతం మంది యువత మాత్రమే ఓటుహక్కును కలిగివున్నారని, దీనిని 4 శాతానికి పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రత్యేక సవరణ ద్వారా చనిపోయిన, డబుల్ ఎంట్రీలు, శాశ్వతంగా బదిలీ అయిన వారు సుమారు 1,07,000 ఓట్లు తొలగించడం జరిగిందని, అదేవిధంగా నూతనంతా 1,11,000 ఓట్లు నమోదు చేయడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియ మొదలు వరకు ఓటు హక్కును పొందవచ్చని, సవరణలు ఉంటాయని పేర్కొనారు. జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అత్యంత విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్స్ కళాశాల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రసంశా పత్రం, మెమెంటోలు అందచేశారు. తొలుత గాంధీ విగ్రహం నుంచి భువనచంద్ర టౌన్ హాలు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, రెవెన్యూ డివిజినల్ అధికారి శేషిరెడ్డి, తాహసీల్దార్ రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరు దినోత్సవ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ శివశంకర్, జేసీ శ్యాంప్రసాద్, డీఆర్‌వో వినాయకం, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



పోలీసుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట లీగల్, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో అమూల్యమైనదని ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పోలీసులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా జాతీయ ఓటర్స్ డేను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన యువతను ఓటరుగా నమోదు చేసి వారిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఓటు హక్కుతో దేశ భవితవ్యాన్ని మార్చగల శక్తి ఓటర్లందరికీ ఉందన్నారు. ప్రలోభాలకు లోను కాకుండా కుల, మత, వర్గ భాష ఒత్తిడులకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాఘవేంద్ర, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

వైసీపీని సాగనంపితేనే రాష్ట్రానికి విముక్తి

- 1500వ రోజుకు రైతుల ఆందోళనలు

నేడు షర్మిల గుంటూరు రాక

- ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం
- ఆటోనగర్ నుంచి భారీ ర్యాలీకి ఏర్పాట్లు

7లో..


ఓటర్ల పేర్లు.. గురజాల

- గురజాలలో 26 ఓట్లు ఒకేలా
- తప్పుల తడకగా తుది ఓటర్ల జాబితా

గురజాల టౌన్, జనవరి 25: ఓటరు పేరు.. గురజాల, తండ్రి పేరు.. గురజాల, ఇంటి సంఖ్య.. గురజాల ఇలా 26 ఓటర్ల వివరాలతో తుది ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురించారు. తప్పులు లేకుండా, నూరు శాతం స్వచ్ఛతతో ఓటర్ల జాబితాలు ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినా అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఓటర్ల జాబితానే నిదర్శనమని అటు రాజకీయ పక్షాల నేతలు, ఇటు ఓటర్లు విమర్శిస్తున్నారు. ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసిన తుది జాబితాలోనూ తప్పులు యథాతథంగానే కనిపించాయి. పట్టణంలోని 20వ బూత్‌లో 26 మందికి ఓటరు పేరు నుంచి తండ్రి, భర్త పేరు, అడ్రస్ మొత్తం గురజాల అని వచ్చాయి. అవి నిజంగానే ఉన్నాయా లేదా నకిలీ ఓట్లా అనేది తెలియాల్సి ఉంది. అలాగే 32వ బూత్‌లో ముగ్గురు చనిపోయినప్పటికీ వారి ఓట్లు తొలగించలేదు. ఇవేగాక మండలంలో అనేక బూత్‌ల్లో డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లు ఇంకా తొలగించలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఓట్లు వెరిఫికేషన్ నెలల తరబడి అధికారులు తొలగించినా తప్పులు మాత్రం వస్తూనే ఉన్నాయని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

డబుల్ ఓట్లు తొలగించని బీఎల్‌వోలు


వినుకొండటౌన్: గ్రామాల్లో నిష్పక్షపాతంగా డబుల్ ఓట్లు తొలగించాలని ఉన్నతాధికారులు బీఎల్‌వోలను పదేపదే ఆదేశించి హెచ్చరించినప్పటికీ స్థానిక వైసీపీ నాయకుల ఒత్తిడి మేరకు కొన్ని గ్రామాల్లో డబుల్ ఓట్లను తొలగించిన దాఖలాలు లేవు. వినుకొండలో బత్తుల వెంకటేశ్వర్లు ఇంటి.నెం.23-1282, సీరియల్ నెం.1036తో ఓటు ఉంది. ఆయనకే నూజెండ్ల మండలం పమిడి పాడులో ఇంటి నెం. 2-236, సి.నెం.632 నంబరుతో మరో ఓటు ఉంది. వినుకొండ మండలం జి.ఉప్పరపాలెంలో బత్తుల నారాయణకు ఇంటి నెం.1-334, సి.నెం.346తో ఒక ఓటు నూజెండ్ల మండలం పమిడిపాడులో ఇంటి నెం.2-210, సి.నెం.869 నంబరుతో మరో ఓటు ఉంది. డబుల్ ఎంట్రీలపై గతంలోనే అధికారులకు ఫిర్యాదులు చేసినా వారి ఓట్లు తొలగించలేదని తుది ఓటర్ల జాబితాను చూస్తే అర్థమవుతుందిన ఓటర్లు ఆరోపిస్తున్నారు. తెలిసి ఆధారాలు అందజేసినా డబుల్ ఓట్లను తొలగించని అధికారులు ఇక తెలియని ఓట్ల గురించి ఎలా పట్టించుకుంటారని మండిపడుతున్నారు.



బత్తుల వెంకటేశ్వర్లుకు ఉన్న రెండు ఓట్లు



గురజాలలో తప్పులతో ఉన్న జాబితా



బత్తుల నారాయణకు ఉన్న రెండు ఓట్లు

ఇళయరాజా కుమార్తె భవతారిణి మృతి



ప్రముఖ సంగీత దర్శకుడు, 'ఇసైజ్ఞాని' ఇళయరాజా కుమార్తె, సంగీత దర్శకురాలు, నేపథ్యగాయని భవతారిణి (47) కేన్సర్ కారణంగా గురువారం సాయంత్రం 5.20 గంటల సమయంలో శ్రీలంకలో మృతి చెందారు. ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను ఆయుర్వేద చికిత్స కోసం సోదరుడు, సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా శ్రీలంకకు తీసుకెళ్ళారు. అక్కడి వైద్యులు కేన్సర్ నాలుగో దశగా గుర్తించి చికిత్స అందిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఆమె గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. తన తండ్రి ఇళయరాజా సంగీతం అందించిన 'భారతి' అనే చిత్రం కోసం ఆమె పాడిన పాటకు ఉత్తమ నేపథ్యగాయనిగా 2000 సంవత్సరంలో జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో సినిమా పాటలను ఆలపించారు. అంతేకాకుండా, ఆమె సంగీత దర్శకురాలిగా కూడా కొనసాగుతున్నారు. చెన్నై నగరంలోని రోసరీ మెట్రిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన ఆమె... నటి రేవతి దర్శకత్వం వహించిన 'మిత్ర మై ఫ్రెండ్' అనే చిత్రం ద్వారా సంగీత దర్శకురాలిగా, 'రాసయ్య' అనే చిత్రం ద్వారా గాయనిగా వెండితెరకు పరిచయమయ్యారు. తన తండ్రి ఇళయరాజా, సోదరులు కార్తీక్ రాజా, యువన్ శంకర్ రాజా సంగీతం సమకూర్చిన చిత్రాల్లోనే నేపథ్యగానం చేశారు. ఆమె దాదాపు 20కి పైగా చిత్రాలకు పాటలు పాడారు. అలాగే, 2002లో సంగీత దర్శకురాలిగా పరిచయమైన ఆమె.. దాదాపు పది చిత్రాలకు సంగీతం అందించారు. వీటిలో రెండు హిందీ చిత్రాలు కూడా ఉన్నాయి. 2019లో ఆమె చివరగా 'మాయాండి' అనే చిత్రానికి సంగీతం అందించగా, ఇపుడు మూడు చిత్రాలకు సంగీతం అందించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కాగా, ఇళయరాజా కూడా శ్రీలంకలోనే ఉన్నారు. శనివారం శ్రీలంకలో ఇళయరాజా మ్యూజిక్ ఫెస్ట్ కార్యక్రమం జరగాల్సి ఉండగా, ఇందుకోసం ఆయన అక్కడకు వెళ్ళారు. భవతారిణి మృతదేహాన్ని శుక్రవారం నగరానికి తీసుకునిరానున్నారు. భవతారిణి భర్త శబరి రాజ్ వ్యాపారవేత్త.

- చెన్నై(ఆంధ్రజ్యోతి)

కాన్ఫిడెంట్‌గా ఉన్నా

రవి కస్తూరి



'ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. యాక్షన్, ఎమోషన్ అంశాలతో పాటు ఫ్యామిలీ డ్రామా కూడా ఉంది. జీవితం చాలించాలనుకొనే ఓ వ్యక్తి దాన్ని ఎలా అధిగమించాడనే అంశాన్ని చిత్రంలో చూపించాం. సినిమా ప్రారంభం నుంచి దీనిపై కాన్ఫిడెంట్‌గా ఉన్నా' అన్నారు నిర్మాత రవి కస్తూరి. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన 'గేమ్ ఆన్' చిత్రాన్ని ఆయన దయానంద్ దర్శకత్వంలో నిర్మించారు. ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదలవుతున్న సందర్భంగా గురువారం రవి మీడియాతో మాట్లాడారు. 'ఆస్ట్రేలియాలో వ్యాపారాలు చేస్తూ ఈ చిత్ర నిర్మాణం చూసుకోవడం చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కంటెంట్ మీద మాకు పూర్తి నమ్మకం ఉంది. ఫస్ట్ కాపీ చూసి హ్యాపీగా ఫీలయ్యా. ఇకపై నిర్మాతగా కొనసాగాలనుకుంటున్నా. ఇప్పటికే రెండు కథలు విన్నా. ఈ సినిమా రిలీజ్ అయ్యాక వాటిని అనౌన్స్ చేస్తాం' అని చెప్పారు.

హత్యా రాజకీయాలకు వైసీపీ కుట్ర

- ఎస్సీ ఎస్టీ బీసీ కాపు నేతల హత్యకు పన్నాగం
- ఆ నెపం టీడీపీ వారిపై నెట్టేందుకు యత్నం
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని


జాబ్‌మేళా వివరాలు వెల్లడిస్తున్న యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జనవరి25: ఎన్నికల వేళ రాష్ట్రంలో గురజాల నియోజకవర్గంతో పాటు మరికొన్ని నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపు నేతలను హత్య చేయించి, ఆ నెపాన్ని టీడీపీ నేతలపై నెట్టేందుకు అధికార వైసీపీ కుట్ర పన్నుతుందని గురజాల మాజీ ఎమ్మెల్యేయరపతినేని శ్రీనివాస రావు ధ్వజ మెత్తారు. గురువారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ- రాష్ట్రంలో అన్ని సామాజికవర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పుడు ఆ వర్గాలతో పాటు విశ్రాంత ఉద్యోగుల సొమ్మునూ దిగమింగుతున్నాడన్నారు. చంద్రబాబు, లోకేశ్, టీడీపీని తిట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపులకే సీట్లు ఇవ్వని పరిస్థితి వైసీపీలో కొనసాగుతుందన్నారు. బాబాయి హత్య, కోడికత్తి శ్రీను డ్రామా వివరాలన్నీ బయటకు తెలుస్తాయనే కోర్టు విచారణకు జగన్‌రెడ్డి హాజరు కావటం లేదన్నారు. మొద్దు శ్రీను తరహాలో కోడికత్తి శ్రీనునూ హత్య చేయిస్తారేమోనన్న అనుమానం ప్రజలు, శ్రీను కుటుంబ సభ్యులలో ఉందన్నారు. రానున్న ఎన్నికలలో అడ్డదారుల్లోనైనా గెలవాలని, కులాల మధ్య చిచ్చుపెట్టి హత్యాయత్నాలకు ఎత్తుగడ వేసే దురాలోచనతో వైసీపీ నేతలు వున్నారన్నారు. జంగమహేశ్వరపురం, అంబాపురంలో జరిగిన హత్యకేసును తనపై మోపేందుకు వైసీపీ నేతలు కుట్రపన్నినా నిజానిజాలేమిటో పోలీసు శాఖకు, ప్రజలకు తెలుసునని యరపతినేని అన్నారు.

నత్తనడకన ఆరోగ్యశ్రీ సేవలు..

రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లుగా ఆరోగ్యశ్రీ సేవలు నత్తనడకన నడుస్తున్నాయని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లింపు లేకపోవడంతో ఇప్పుడు వైద్యసేవలు నిలిపివేస్తున్నారన్నారు. గురజాల నియోజకవర్గంలో తాను 25 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ అందించారని, ఒక్క పిడుగురాళ్లలో బాలిక కాలేయ చికిత్సకు రూ.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన విషయాన్ని యరపతినేని గుర్తుచేస్తూ నాలుగేళ్లలో ప్రభుత్వం, ఎమ్మెల్యే కాసు ఎవరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించారో చెప్పాలన్నారు.

27న వాగ్దేవి జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా..

రాబోయే ఎన్నికలలో 155 సీట్లు గెలిచి రాష్ట్రంలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వం ఏర్పడబోతుందని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. గురజాల సమీపంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు యరపతినేని తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 50కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, ఇప్పటికే 1500 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. సమావేశంలో షేక్ బాబావలి, కొమ్మినేని రామచంద్రరావు, వీరాస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సయ్యద్ అమీర్‌అలి, వడ్డవల్లి సాంబశివరావు, కోట హరి, రాష్ట్ర వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వడ్డే నవీన్, చల్లగుండ్ల శ్రీను, ఎల్‌వీఆర్, బొల్లా శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ శ్రీను, వల్లెపు రామకృష్ణ, నందిపాటి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు ఎమ్మెల్యే.. అవినీతి అనకొండ

- 'రా.. కదలిరా!' సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి దేవినేని
- చంద్రబాబు సభను జయప్రదంచేయండి : టీడీపీ, జనసేన నేతలు


రా..కదలిరా! సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న దేవినేని ఉమ

గుంటూరు,జనవరి 25(ఆంధ్రజ్యోతి): పొన్నూరు ఎమ్మెల్యే అవినీతి అనకొండ అంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విరుచుకుపడ్డారు. ఈనెల 29న పొన్నూరులో జరగనున్న 'రా.. కదలిరా!' బహిరంగ సభకు సంబంధించి పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సన్నాహక సమావేశం జరిగింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షత వహించిన సమావేశానికి దేవినేని ఉమ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నూరు ఎమ్మెల్యే పెద్ద అవినీతిపరుడు. కొండలు, గుట్టలు, క్వారీలు అన్నీ కొల్లగొట్టేశాడు అంటూ విరుచుకుపడ్డారు. పొన్నూరులో టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కసిగా ఉన్నారన్నారు. ఈనెల 29న జరగబోయే చంద్రబాబు సభను విజయవంతం చేయాలన్నారు. తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరుగుతున్న కుట్రలు, అరాచకాలు, అక్రమాలు, దోపడీలు, దౌర్జన్యాలు, కుట్రల నుంచి ప్రజలను రక్షించుకోవడానికి రా..కదలిరా కార్యక్రమానికి చంద్రబాబు పిలుపునిచ్చారన్నారు. పొన్నూరులో జరిగే సభకు టీడీపీ, జనసేన నాయకులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ, జోన్-3 పరిశీలకుడు మంతెన సత్యనారాయణరాజు మాట్లాడుతూ జగన్‌రెడ్డి విధ్వంసకర పాలనలో జనం తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే వారికి సాంత్వన అని చెప్పారు. మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ సైకో జగన్ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడ డానికి ప్రజలందరూ సమాయత్తం కావాలని అన్నారు. గుంటూరు పార్లమెంటు పరిశీలకుడు కొండపల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్‌కి తెలిసింది రద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులేనన్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు సభకు జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని చెప్పారు.

సమావేశంలో మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దివి శివరాం, మాజీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి, ఇన్‌చార్జులు మొహమ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్ర, బూర్ల రామాంజనేయులు, జనసేన పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, మంగళగిరి సమన్వయకర్త నందం అబద్దయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు, చిట్టాబత్తిన చిట్టిబాబు, మానుకొండ శివప్రసాద్, మద్దిరాల ఇమ్మానుయేల్, కనపర్తి శ్రీనివాసరావు, వడ్రాణం హరిబాబు, సుఖవాసి శ్రీనివాసరావు, దామినేని శ్రీనివాసరావు, సింహాద్రి కనకాచారి, భీమినేని వందనాదేవి, కంచర్ల శివరామయ్య, గోళ్ళ ప్రభాకర్, షేక్ మీరావలి, శాఖమూరి నారాయణ ప్రసాద్, కల్లూరి శ్రీనివాసరావు,ముత్తినేని రాజేష్, నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, చుక్కపల్లి రమేష్, సౌపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

జగన్ నోట ఓటమి మాట

- అదే ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు


మాట్లాడుతున్న పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 25: రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను గమనించే జగన్ నోట ఓటమి మాట మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ వైఫల్యాలపై నిప్పులు చెరిగారు. అతడి 56 నెలల పాలనలో ఏం చేశారని ప్రజలు తిరిగి ఓటు వేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. వైనాట్ 175 అన్న ఘీంకారాల నుంచి అభ్యర్థులను వెతుక్కోవాల్సిన దుస్థితికి చేర్చింది తన తప్పులేనని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చ లేని, తల్లిని, చెల్లిని ఇంటి నుంచి బయటకు పంపిన, సొంత బాబాయిని చంపిన నిందితులను సంకలో పెట్టుకొని తిరుగుతున్నా వ్యక్తిని ప్రజలు మళ్ళీ నమ్మే ప్రశక్తే లేదన్నారు. వైసీపీలో మిగిలిన నేతలు కూడా ఈ విషయాన్ని ఎంత త్వరగా అర్థం చేసుకుంటే వారి భవిష్యత్‌కు అంతమేలు ప్రత్తిపాటి సూచించారు.ఈపరిణామాల్లో జగన్ తన ఓటమికి ఎవ్వరినీ నిందించాల్సిన అవసరం లేదని, తను తవ్వుకున్న గుంటలో తానే పడుతున్నారని ఎద్దేవా చేశారు.


కొల్లిపరలో పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి

రాష్ట్రంలో ముస్లింలకు అన్ని విధాలా అన్యాయం

- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర, జనవరి 25: రాష్ట్రంలో ముస్లింలకు అన్ని రకాలుగా అన్యాయం చేసిన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆలపాటి తలపెట్టిన ప్రజాయాత్ర గురువారం 14వ రోజులకు చేరుకుంది. మండల కేంద్రం కొల్లిపరలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీ కార్పొరేషన్, స్కిల్ డెవలప్‌మెంట్, కుట్టుమిషన్లు, సబ్సిడీ రుణాలు, ముస్లిం పథకాలను తీసివేసిన ఘనత జగన్ దక్కిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న నిధులను కూడా పక్కదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. రాజధాని లేని రాష్ట్రంగా చేసిన దుర్మార్గపు ప్రభుత్వమన్నారు. రాబోయేది టీడీపీ, జనసేన ప్రభుత్వమని ప్రజలందరి మద్దతుతో సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రం ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నేతలు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, ఆరే శేఖర్, ఆరిమండ వెంకటరెడ్డి, బొల్లు యోగానందచటర్జీ, దాసరి నరసయ్య, కొల్లి కోటిరెడ్డి, బొంతు చంద్రిక, ఉప్పాల రమేష్‌రెడ్డి, తాతా అంజనేయులు, షేక్ రఫీ, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువ ఓటర్లపై దేశ భవిష్యత్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి


పురంధేశ్వరిని సత్కరిస్తున్న కెఎల్‌యూ వీసీ సారథి వర్మ తదితరులు

తాడేపల్లి, జనవరి 25: దేశ భవిష్యత్తు యువ ఓటర్లపై ఆధార పడి ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గురువారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనకు లభించిన ఓటు హక్కు ఎంతో శక్తివంతమైన ఆయుధమన్నారు. యువత దేశం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించి మంచి నాయకులను తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో నేడు భారత్‌కు ఉన్న ప్రతిష్ట ప్రధాని మోదీ వలననే సాధ్యమయిందన్నారు. నరేంద్రమోదీ కృషితో అయోధ్యలో బాలరాముడికి 500 వందల సంవత్సరాల తరువాత ప్రాణ ప్రతిష్ట జరిగిందని ఇది దేశం గర్వించ దగ్గ విషయమన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా నరేంద్రమోదీ, అమిత్ షా, నడ్డా దేశం కోసం పాటుపడుతున్నారన్నారు. ఇటువంటి నాయకత్వం ఎల్లవేళలా దేశానికి అవసరమన్నారు. అనంతరం యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనలు అడిగి తెలుసుకుని ఇంక్యుబేటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ మాట్లాడుతూ యువత స్టార్టప్ ఇండియాకు దిక్సూచి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ సారధి వర్మ, ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, డీన్ డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, బీజేవైఎం నాయకులు మాధవ్, చైతన్యశర్మ, డాక్టర్ అభిరుచి మధు, తదితరులు పాల్గొన్నారు.


ప్రత్తిపాడు పీడీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు

'ఆడుదాం ఆంధ్ర'లో అన్యాయం

- ఆడి.. గెలిచిన కీడాకారుల పేర్లు ఆన్‌లైన్లో ఎక్కని వైనం
- నియోజకవర్గస్థాయి పోటీల్లో రసాభాస

ప్రత్తిపాడు, జనవరి 25: ఆడుదాం ఆంధ్రలో ఆడి.. గెలిచిన వారికి తీవ్ర అన్యాయం జరిగింది. మండల స్థాయిలో విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు నిరాశతో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో ఖోఖో పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాలకు చెందిన ఖోఖో జట్టుకు తీవ్ర అన్యాయమే జరిగింది. మండల స్థాయిలో ఆడి, గెలిచిన వారు కాకుండా.. అసలు మండల స్థాయిలో ఆడనివారిని నియోజకవర్గ స్థాయిలో ఆడించారు. ప్రత్తిపాడు మండలానికి సంబంధించి ఖోఖో జట్టులో క్రీడా కారులు లేకపోవడంతో ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండానే వారి చేత ఆటలు ఆటలు ఆడించారు. మీ పేర్లు మేము నమోదు చేస్తాం అని ఆనాడు చెప్పిన అధికారులు వారి వద్ద నుంచి అన్ని అప్లికేషన్లు తీసుకుని ఆన్‌లైన్లో నమోదు చేయలేదు. అలాగే పెదనందిపాడు మండలానికి సంబందించి ఆన్‌లైన్లో నమోదు చేసుకుని ఆటలు ఆడి, గెలిచిన టీం పేర్లు కూడా ఆన్‌లైన్లో లేకుండా పోయాయి. వేరే పేర్లు రావడంతో వచ్చిన టీంను వెనక్కు పంపించారు. దీంతో ఈ రెండు టీం సభ్యులు ప్రత్తిపాడు జడ్పీ పాఠశాలలో తమకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించారు. ఆన్‌లైన్లో పేర్లు వస్తేనే మేము ఇక్కడ ఆడించేది.. పేర్లు ఉన్న వారు మాత్రమే ఆడాలి అంటూ అధికారులు ఖరాఖండీగా తేల్చి చెప్పారు. ఇన్ని రోజులు మేము కష్టపడి ప్రాక్టీస్ చేసి ఇప్పుడు మమ్మల్ని వెనక్కు వెళ్లమనడం ఏమిటంటూ క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి క్రీడా కారులను గ్రౌండ్ నుంచి బయటకు పంపించారు.

నిర్లక్ష్యం ఖరీదు రూ.60లక్షల కోట్లు

- ఇకనైనా సహజ వనరుల సాధనకై ఉద్యమించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

గుంటూరు(తూర్పు), జనవరి25: రాష్ట్ర ముగింట నుంచి సహజ వాయివు తరలిపోతుందని, న్యాయబద్ధమైన ధర కోసం రాష్ట్ర పాలకులు అడగడం లేదని, కేంద్రం కూడా పట్టించుకోవడం లేదని కేజీ బేసిన్ గ్యాస్ సాధన సమితి నాయకులు వాపోయారు. 1983లో కృష్ణా-గోదావరి బేసిక్ ఏర్పాటైనప్పటి నుంచి ఇంతవరకు రాష్ట్ర సంపద రూ.60లక్షలు కోట్లు తరలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీ బేసిన్ గ్యాస్, చమురు- ఆంధ్రప్రదేశ్ హక్కు అనే అంశంపై గుంటూరు అరండల్‌పేటలో ఆర్య సమాజ్ భవన్లో కేజీ బేసిన్ గ్యాస్ సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నల్లమడ రైతు సంఘ నాయకులు కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ మోదీ ప్రధాని అయిన తరువాత సహజవనరులు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి, కనీసం రాష్ట్రాలకు రావాల్సిన వాటాలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. కొద్దిగొప్పో ప్రభుత్వరంగ సంస్థపై ఓఎన్‌జీసీ రాయిల్టీ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తుందని, రిలయిన్స్ మాత్రం ఒక్క రూపాయి ఇవ్వడం లేదని మండిపడ్డారు. వాటాలపై గతంలో సీఎంలుగా పనిచేసిన రాజశేఖరరెడ్డి, చంద్రబాబునాయుడు, కిరణ్ కుమార్‌లు కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని, ప్రసుత్త ప్రభుత్వం మౌనం దాలుస్తుందని పేర్కొన్నారు. కేంద్ర. రాష్ట్ర పభుత్వ మాజీ సలహాదారు మహదేవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంపద రాష్ట్రంలోని ఉందని, ముకేష్ అంబానీ సంపద 30శాతం సంపద కృష్ణా-గోదావరి బేసిన్ నుంచి సమకూరుతుందని వివరించారు. సమావేశంలో పీవీ మల్లిఖార్జునరావు, నాదెండ్ల బ్రహ్మయ్య, నళిని కాంత్, పాటిబండ్ల కోటేశ్వరరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కొల్లా రాజమోహన్

నేడు ఏపీసీసీ చీఫ్ షర్మిల గుంటూరు పర్యటన

- ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం
- భారీ ర్యాలీకి ఏర్పాట్లు

గుంటూరు, జనవరి 25: ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల తొలిసారిగా జిల్లా పర్యటనకు వస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలతో గుంటూరులో సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలకు ఆటోనగర్ నుంచి ఘన స్వాగతం పలికేందుకు ఆ పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఆటోనగర్ నుంచి ఎన్‌జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో గుంటూరు జిల్లాతో పాటు బాపట్ల, నరసరావుపేట జిల్లాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారు. కాగా వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలకాలని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ ఉస్మాన్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

1,14,103 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 1,14,103 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,19,090 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 59,352 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	20100
నెంబరు. 5	10500	18500
273	12000	19000
341	8700	20000
4884	10500	15000
సూపర్ 10	15000	15000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20500
బ్యాడిగి	8500	20000
దేవనూరు డీలక్స్	9000	19500
తెల్లకాయలు	5000	13000

వైసీపీని సాగనంపితేనే రాష్ట్రానికి విముక్తి

- 1500వ రోజుకు రైతుల ఆందోళనలు


1500ల రోజు దీక్ష సభకు హాజరైన మహిళలు

తుళ్లూరు, జనవరి25: వైసీపీని శాశ్వతంగా ఇంటిలో కూర్చోబెడితేనే రాష్ట్రానికి విముక్తి ఉంటుందని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలుచేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1500వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కల ఆటతో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనకబాటు తనానికి గురి చేశాడన్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకు పోతుంటే, ఏపీ మాత్రం తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర సంపద అమరావతిని నిర్వీర్యం చేసిన సీఎం జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం రాజధాని గ్రామాల్లో కొనసాగింది. తుళ్లూరు ధర్నా శిబిరం వద్ద అమరావతి ఉద్యమం 1500వ రోజు అంకెను దీపాలు వెలిగించి ప్రదర్శించారు.

బైబిల్ మిషన్ మహాసభలకు నంబూరు స్టేషన్‌లో రైళ్ల నిలుపుదల

గుంటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): బైబిల్‌మిషన్ మహాసభలు ఈనెల 26నుంచి ప్రారంభం కానుండటంతో యాత్రీకుల సౌకర్యార్థం పలు రైళ్లకు నంబూరు రైల్వేస్టేషన్‌లో నిలుపుదల సౌకర్యం కల్పిస్తు న్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ గురువారొ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 20 వరకు నెంబరు. 17282 నరసపూర్-గుంటూరు, నెంబరు. 17281 గుంటూరు - నరసపూర్, నెంబరు. 17016 సికింద్రాబాద్ - భువనేశ్వర్, నెంబరు. 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌లకు నిలుపుదల సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124, 135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



యరపతినేని వద్ద తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న టీడీపీ మహిళా కార్యకర్తలు

మహిళలని కూడా చూడకుండా తప్పుడు కేసులు పెట్టారు

● యరపతినేని వద్ద ఆవేదన

దాచేపల్లి, జనవరి 25: మహిళలమని కూడా చూడకుండా తమపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని రామాపురం గ్రామానికి చెందిన టీడీపీ మహిళా కార్యకర్తలు గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. యరపతినేని శ్రీనివాసరావు గురువారం మండలంలోని రామాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ దసరా పండుగ ఊరేగింపులో భాగంగా జరిగిన ర్యాలీలో వైసీపీ నాయకులు తమ గృహాల వద్దకు వచ్చి మా కుటుంబాలకు చెందిన మగవారిని కొట్టడమే కాకుండా మహిళలమని కూడా చూడకుండా తమపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని తెలిపారు. తాము టీడీపీకి అనుకూలంగా వుండటమే కారణంగా తమపై ఇటువంటి తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. యరపతినేని మాట్లాడుతూ భయపడాల్సిన పనిలేదని, ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. వైసీపీని ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని, రానున్న ఎన్నికలో మన పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. టీడీపీ కార్యకర్త వేముల ప్రతాప్‌రెడ్డి ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఆయా కార్యక్రమాలలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వేముల వినోద్‌రెడ్డి, గుంటుపల్లి నాగేశ్వరరావు, భద్రి, నర్రా పుల్లయ్య, చింతపల్లి హసన్ అహ్మద్, కోరె రామారావు, పగడాల భాస్కరరావు, రుద్రాల అచ్చారావు, బి.నారాయణ తదితరులున్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పిడుగురాళ్ల, జనవరి 25 : నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈనెల 27వ తేదీన పట్టణంలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. కళాశాల ప్రాంగణాన్ని గురువారం పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ఉపాధి లేక నిరుద్యోగ యువత అల్లాడి పోతున్నారని, 50 కంపెనీలతో మాట్లాడి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఐటీ, నాన్ ఐటీ ద్వారా 2 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు జాబ్‌మేళా ద్వారా కల్పించనున్నట్లు యరపతినేని తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారంలో పిడుగురాళ్లలో మరో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. గురజాల నియోజకవర్గానికి చెందిన యువతీ యువకులు మెగా జాబ్‌మేళా లింకు ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునని, మరికొందరు అదేరోజు జాబ్‌మేళా వద్ద కూడా తమ పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యరపతినేని నిఖిల్, పులుకూరి కాంతారావు, నేలవల్లి బొల్లయ్య, అడపా శ్రీనివాసరావు, శివనాగు, పోటు నాగేశ్వరరావు, మద్దినేని లక్ష్మీనారాయణ, శరమాల హనుమంతరావు, సూదిరెడ్డి సైదులు, మక్కెన శ్రీను, కొట్టె శ్రీను, దావీదు, పేతురు, మరియబాబుతో పాటు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వందనపు కోటి కుటుంబానికి యరపతినేని పరామర్శ

పిడుగురాళ్ల, జనవరి 25 : పిడుగురాళ్ల ఆర్యవైశ్య ప్రముఖులు, టీడీపీ నాయకుడు వందనపు కోటి ఆకస్మిక మరణం తననెంతో బాధించిందని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. కోటి కుటుంబాన్ని గురువారం పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కోటి మొదటి నుంచి తనకు ఆత్మీయుడిగా, పార్టీకి విధేయుడుగా వుండేవాడని యరపతినేని తెలిపారు. కోటి చిత్రపటానికి యరపతినేని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కనిగిరి శ్రీను, కోట హరి, వివి నాగేశ్వరరావు, చేగు రమేష్, గోళ్ల కిరణ్, పలుచూరి ధనుంజయ, నీరుమళ్ల సత్యం, మోటమర్రి శ్రీను, లఘువరపు సాంబశివరావు, శ్రీనివాసరావు, బూరెల అనిల్ తదితరులున్నారు.

టీడీపీతోనే బడుగులకు న్యాయం

● జానపాడులో రెండో రోజు భవిష్యత్‌కు గ్యారంటీ

పిడుగురాళ్ల, జనవరి 25 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోనే బడుగు, బలహీనవర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. జానపాడులో రెండో రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో గురువారం యరపతినేని పాల్గొన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వంలో అన్ని సామాజికవర్గాలకు మేలు జరుగుతుందనే నమ్మకం ఇప్పటికే రాష్ట్ర ప్రజలలో కలిగిందని, అధికారం కోసం అలవికాని హామీలిచ్చి ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేని జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారని యరపతినేని తెలిపారు. జానపాడు గ్రామం టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, రేపటి ఎన్నికలలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరేలా చేయడం జరుగుతుందన్నారు. యరపతినేనికి గ్రామంలో పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రామ్మూర్తి, వున్నం వెంకటరావు, గండికోట వెంకటేశ్వర్లు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, ముప్పాళ్ల సాంబయ్య, బండ్ల వెంకటేష్, కామిశెట్టి రమేష్, వున్నం సురేష్, తెలుగు యువత ఖాశిం, ముప్పాళ్ల సురేష్, మక్కెన రాజు, మక్కెన సత్యనారాయణ, మౌలాలి, రఫీ, మస్తాన్, కొండా శ్రీను, రామిశెట్టి సురేష్, అంజిబాబు, పసుపులేటి నరసింహారావు, యర్రం రామకృష్ణ, జంగిలి వెంకటరావు తదితరులున్నారు.

మహిళాశక్తి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

పిడుగురాళ్ల, జనవరి 25 : రాబోయే ఎన్నికలలో మహిళా శక్తి పథకాలతో జరిగే మేలు ఏమిటో ప్రతి మహిళకు వివరించాలని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పట్టణ తెలుగుయువత అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత మహిళాశక్తి టీడీపీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ తయారుచేసిన కొత్త స్కూటీని గురువారం పిడుగురాళ్లలో యరపతినేని పరిశీలించారు. యరపతినేని మాట్లాడుతూ మేనిఫెస్టోలోని మహిళా పథకాలతో పట్టణంలో ప్రచారం నిర్వహించాలని సూచించి సీతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాదర్తి రాజేశ్వరి, కొంకా రాధ, శారద, కోమటినేని లక్ష్మీ, గద్దె అరుణ, షేక్ నాగూర్, అంజమ్మ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల ధర్నా

పిడుగురాళ్ల, జనవరి 25 : విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం పిడుగురాళ్ల పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ అధ్యక్షులు తుల్లిబిల్లి శేషగిరిరావు, కెవి చలపతిరావు, ఎం.కోటేశ్వరరావు, ఎం.డేవిడ్, పిడుగురాళ్ల ఎన్‌జీఓ సంఘ అధ్యక్షుడు పట్టాభి, కార్యదర్శి ఇవి అప్పారావు, బిజికె మాస్టర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే ఇవ్వాలని, పెన్షనర్ల సమస్యలను, న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ గురువారం పట్టణంలో నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక ఎన్‌జీవో నేతలు కూడా ప్రదర్శనలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందించారు. కార్యక్ర మంలో బొడ్డు రామారావు, పురుషోత్తం, లక్ష్మీనారాయణ, పోతులూ రయ్య, ప్రసాదు, వెంకటాద్రి, రంగారెడ్డి, పెండెం మణిరావు, మురహరి, రమాదేవి, హెలీనా, నాగ వర్ధన్, సూర్యనారాయణ, సుబ్బారావు, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్, జనవరి 25: పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా నరసింహయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద పెన్షనర్లు ఆందోళన నిర్వహించారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రామనాథశర్మ, చంద్రయ్య, హరినాథ్, శరభయ్య, అంజయ్య, పాపిరెడ్డి, లక్ష్మణరావు, నాగేశ్వరరావు, జయరావు పాల్గొన్నారు.

బీసీలను పాతాళానికి తొక్కిన జగన్ ప్రభుత్వం

● జయహో బీసీ సదస్సులో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



జయహో బీసీ సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు, జనవరి 25 : ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం బీసీలను కోలుకోలేని విధంగా పాతాళానికి అణగదొక్కిందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. క్రోసూరులో గురువారం రాత్రి జరిగిన క్రోసూరు, బెల్లంకొండ మండలాల స్థాయి జయహో బీసీ సదస్సులో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గాదె సూర్యనారాయణ సదస్సుకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే శ్రీధర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బీసీలను దారుణంగా మోసం చేసి కులాల వారీగా విడగొట్టి 54 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి పైసా కూడా విదిలించలేదన్నారు. బీసీలకు మొదటి నుంచి అండగా ఉన్నది, వారికి న్యాయం చేసింది దివంగత ఎన్‌టీ రామారావు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం తెస్తామన్నారు. నాలుగున్నర సంవత్సరాల్లో ఇక్కడ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేసింది శూన్యమని, తట్టా మట్టి కూడా పోయలేదని విమర్శించారు. రాజధాని నిర్మాణం కావాలన్నా, బీసీలకు ఉద్యోగాలు రావాలన్నా, బీసీ కార్పొరేషన్‌లకు రుణాలు మంజూరు కావాలన్నా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. సదస్సులో టీడీపీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు పఠాన్ నూర్జహాన్ బేగం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల గంగాధర్, నియోజకవర్గ టీడీపీ నాయకులు కంచేటి సాయిబాబు, తోకా వెంకటరావు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి, జిల్లా ఉపాధ్యక్షులు నలజాల సదాశివరావు, బీసీ సెల్ నాయకులు నల్లమేకల వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, రోశయ్య, ధూళ్ళ సాంబశివరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గుడిపాడు బాషా, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు దుద్దుల యోహాన్, బీసీ సెల్ మహిళా నాయకురాలు చల్లా అనూపకళ, కొండవీటి శ్రీనివాసరావు, షేక్ సలాం పాల్గొన్నారు.

ర్యాలీలో గర్జించిన వేలాది మంది బీసీలు

బీసీ జయహో సదస్సు సందర్భంగా క్రోసూరులో జరిగిన ర్యాలీలో వేలాది మంది బీసీలు గర్జించారు. ఎర్రబాలెం నుంచి సదస్సు ప్రాంగణం వరకు మూడు కిలోమీటర్ల దూరం వెనుకబడిన వర్గాల కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. వందలాది టీడీపీ జెండాలు చేతబూని టీడీపీ జిందాబాద్, జయహో బీసీ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి క్రోసూరులో జరిగిన జయహో ర్యాలీ ఉత్సాహాన్ని నింపింది.

ఓటర్ల అవగాహన దినోత్సవ ర్యాలీలు



విద్యా కేంద్రం హైస్కూల్‌లో ఓటరు అవగాహన దినోత్సవ ర్యాలీ

సత్తెనపల్లి, జనవరి 25 : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యా కేంద్రం డిగ్రీ కళాశాలలో గురువారం ఆర్డీవో రాజకుమారి మునిసిపల్ కమిషనర్ షమ్మి, తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు. 80 సంవత్సరాలు పై బడిన సీనియర్ ఓటర్లు 11 మందిని అధికారులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులతో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కొత్తగా ఓటరుగా నమోదైన ఓటర్లకు అవగాహన కొరకు నమూనా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి మాక్ పోలింగ్ చేయించారు. అనంతరం విద్యా కేంద్రం కళాశాల వద్ద నుంచి పట్టణంలోని తాలూకా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీలో అధికారులతో పాటు ఎంఈవో శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు, మునిసిపల్, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

● గురజాలటౌన్, జనవరి 25 : పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హ క్కు కలిగి ఉండాలని ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో ర్యాలీ జరిపి అంబేద్కర్ కూడలిలో ప్రతి జ్ఞ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో మాక్ పో లింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈవీఎంలతో పోలింగ్ జరిపారు. తహసీల్దార్ మీసాల దానియేలు, కమిషనర్ శ్రీనివాసరావు, సీఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్, జనవరి 25 : పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యాన గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కార్యాలయం వద్ద ముందుగా ప్రతిజ్ఞ జరిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ జరిపారు. ఈ ర్యాలీలో పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు. అలాగే చక్రధర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యాన కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం జరిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, నవీన్‌రెడ్డి, వెం కటేశ్వరరెడ్డి, గురవయ్య, ప్రసన్న, రోశిరెడ్డి, పవనేశ్వర రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.



మాచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న పురపాలక సంఘం సిబ్బంది, బీఎల్‌వోలు

● రెంటచింతల,జనవరి 25 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అప్పుడే పాలకులు చేస్తున్న తప్పులను ప్రశ్నించే అర్హత లభిస్తుందని సాగరమాత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎలీషా రాజ్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులకు ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు.

● అమరావతి, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని అమరావతి, ధరణికోట గ్రామాలలో విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమ తులు అందజేశారు. మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి తహసీల్దార్ విజయశ్రీ బహుమతులు అందజేశారు.

● ముప్పాళ్ళ, జనవరి 25 : ఓటు హక్కు అమూల్యమైనదని, సక్రమంగా వినియోగించుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని తహసీల్దార్ ఎం.భవానీశంకర్ అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా హైస్కూల్ వద్ద నుంచి ముప్పాళ్ళ వరకు ఓటు హక్కు వినియోగంపై తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పలువురు అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంలపై, వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పించి సీనియర్ సిటిజన్‌లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పుట్టారెడ్డి, డీటీ లక్ష్మీప్రసాద్, ఎంఈఓ-2 సీతారామిరెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.

● నకరికల్లు, జనవరి 25 : నకరికల్లులో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరుగా నమోదు కండి, భారతీయుడిగా గుర్తింపు పొందండి అంటూ నినాదాలు చేశారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. 696 ఓట్లను నమోదు చేసినట్టు తహసీల్దార్ కే.నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పీఎస్ భాను, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

● క్రోసూరు, జనవరి 25 : యువతీ, యువకులు, విద్యార్థులు నూతనంగా ఓటు నమోదు చేసుకున్న వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి పద్మశ్రీ సూచించారు. గురువారం క్రోసూరు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరిగిన 14వ ఓటర్ల జాతీయ దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులతో మానవహారాన్ని ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్‌బాబు, ఈవోపీఆర్‌డీ శివరామయ్య, పలు శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

● మాచవరం, జనవరి 25 : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాచవరంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. ఓటు ఉన్న వారు దానిని దుర్వినియోగపరచుకోకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఆర్‌ఐ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ షరీఫ్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

శిల్పకళాశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

దుర్గి, జనవరి 25 : దుర్గిలోని నాగార్జున శిల్ప కళాశాలను గురువారం ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ సందర్శించారు. శిల్పాలపై అక్కడున్న శిల్పులను అడిగి తెలుసుకున్నారు. శిల్పాల తయారీకి వినియోగిస్తున్న క్వారీని పరిశీలించారు. క్వారీలో నీటిని లేకుండా చేసి శిల్పులకు ఉపయోగపడేలా చూస్తామన్నారు. శిల్పి చెన్నుపాటి శ్రీనివాసాచారి శిల్పాన్ని కల్పశ్రీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సమతావాణి, వీఆర్వో వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన అధికార ప్రతినిధిగా నక్షత్రపు



నక్షత్రపు ప్రసాద్

మాచర్ల, జనవరి 27 : జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నక్షత్రపు ప్రసాద్ నియమితులయ్యారు. జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు నియామక ఉత్తర్వులు పంపారు. ప్రసాద్ మాట్లాడుతూ కాపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను టీడీపీ, జనసేన కూటమికి మద్దతునిచ్చే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. అన్ని వర్గాల మద్దతుతో టీడీపీ, జనసేన కూటమి విజయసాధనకు కృషి చేస్తానన్నారు. కాగా నక్షత్రపు నియామకంపై పవన్, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్లు, కాపు సంఘ పెద్దలు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి సంక్షేమాన్ని వివరించండి : పీఆర్కే

రెంటచింతల, జనవరి 25 : గత 56 నెలలు నుంచి సీఎం జగన్ మోహనరెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లోని ఓటర్లకు వివరించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పీఆర్కే అన్నారు. గురువారం రెంటచింతల టౌన్ వైసీపీ అధ్యక్షుడిగా గుజ్జుల సైదారెడ్డిని ఎంపిక చేసి ఆ మేరకు నియామక పత్రాన్ని అందచేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వైసీపీ మండల మాజీ కన్వీనర్ పూజల రామయ్య, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, పమ్మి సీతయ్య, గొట్టం భాస్కరరెడ్డి, గుండా కిషోర్ తదితరులున్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

దాచేపల్లి, జనవరి 25: దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్ పారిశుధ్య కార్మికులపై వ్యక్తిగత కక్ష పెంచుకొని కార్మికులను వేధిస్తున్నారని పారిశుధ్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పారిశుధ్య కార్మికుల సమ్మె సమయంలో స్థానిక సిబ్బంది తన మాట వినలేదన్న కక్షతో నగర పంచాయతీ కమిషనర్ కార్మికులను దూషిస్తూ పనిగంటల సమయం మార్చారని తెలిపారు. కమిషనర్ ఇదే విధానాన్ని కొనసాగిస్తే రాష్ట్ర మున్సిపల్ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి సాల్మన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగపల్లి శ్రీనివాసరావు, తదితరులున్నారు.

జలాశయంలో దూకి వ్యక్తి ఆత్మహత్య

విజయపురిసౌత్, జనవరి 25: నాగార్జున సాగర్ జలాశయంలో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ వెంకటకొండారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నంకు చెందిన ఆటో డ్రైవర్ బండ్ల మల్లేష్ (49) కుటుంబసభ్యులతో మనస్పర్థలు రావడంతో మూడు రోజుల క్రితం నాగార్జున సాగర్‌కు వచ్చారు. డ్యాం స్పిల్‌వే సమీపంలోని దిగువకృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహం జలాశయంపై తేలాడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకట కొండారెడ్డి తెలిపారు.

నాటుసారా స్వాధీనం

మాచర్ల, జనవరి 25: మాచర్ల సెబ్ అధికారులు గురువారం నాటుసారా స్వాధీనం చేసుకొని ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని చింతలతండాకు చెందిన మూఢావత్ కెలి, పట్టణంలోని వడ్డెరపాలెంకు చెందిన మంజుల నాగేంద్రమ్మలు 20 లీటర్ల నాటుసారా క్యానుతో పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్ద తచ్చాడుతున్నారు. విషయం తెలుసుకున్న సెబ్ అధికారులు అక్కడకు చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఇద్దరిపై హత్యాయత్నం

కారంపూడి, జనవరి 25 : వివాహ వేడుకలో జరిగిన వివాదం నేపథ్యంలో ఇరువురు వ్యక్తులపై హత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని పెదకొదమగుండ్ల పంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెంలో గురువారం జరిగింది. గ్రామంలో వివాహం జరుగుతుండగా మాటామాటా పెరిగి ఇరువర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ క్రమంలో కొమ్ము ఏసోబు, చిన పేరయ్యలు కారంపూడి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి తిరిగి వస్తుండగా ప్రత్యర్థి వర్గీయులు పది మంది దారి కాచి వారిరువురిపై దాడి చేశారు. ఈ దాడిలో వారి చేతికి బలమైన గాయాలయ్యాయి. వీరిని గురజాలలోని వైద్యశాలకు తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై దాడి

ముప్పాళ్ళ జనవరి 25 : మండలంలోని పలుదేవర్లపాడులో పాత గొడవల నేపథ్యంలో మహిళపై కొడవలితో దాడి చేసిన సంఘటన గురువారం జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన గోరంట్ల అప్పమ్మ గడ్డికోసుకుని వస్తుండగా పాతకక్షల నేపథ్యంలో దిగళ వెంకట లక్ష్మణరావు అతని భార్య వెంకట నారాయణమ్మలు అప్పమ్మపై కొడవలితో దాడి చేయడంతో తలకు గాయమైంది. ఎస్‌ఐ కిషోర్‌బాబుని వివరణ కోరగా ఇరువర్గాల ఘర్షణ జరిగిందని విచారిస్తున్నామని తెలిపారు.

ఆసరా కాదు.. అక్కా చెల్లెమ్మలకు టోకరా : టీడీపీ

సత్తెనపల్లి, జనవరి 25 : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్కా చెల్లెమ్మలకు వైఎస్ జగన్ పెద్ద టోకరా వేశారని టీడీపీ నేతలు అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ, పసుపు, కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటి మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో డ్వాక్రా మహిళలకు మోసం జరిగిందన్నారు. సున్నా వడ్డీ రూ.5 లక్షలు అని జగన్ పాలనలో రూ.3 లక్షలకుకు దించారన్నారు. ఆసరా పేరుతో మహిళలకు జగన్ టోకరా వేశారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెప్పటం ఖాయమ న్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు ఆళ్ళ సాంబయ్య, పూజల వెంకట కోట య్య, కంభాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా బత్తుల



వెంకట స్వామి

సత్తెనపల్లి, జనవరి 25 : టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా సత్తెనపల్లి మం డలం ధూళిపాళ్ళకు చెందిన బత్తుల వెంకటస్వామిని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే.అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల కాపీని వెంకట స్వామి గురువారం విలేకరులకు అందించారు. వెంకటస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, సత్తెనపల్లి నియోజకవర్గంలో కన్నా విజయానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కారకులైన టీడీపీ సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జయహో బీసీ కార్యక్రమానికి తరలివెళ్ళిన టీడీపీ శ్రేణులు

బెల్లంకొండ, జనవరి 25 : క్రోసూరులో గురువారం సాయంత్రం జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి బెల్లంకొండ మండలం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. నరసరావుపేట పార్లమెంట్ బీసీ ప్రధాన కార్యదర్శి ఓర్చు ఆనంద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు తరలివెళ్ళారు. ముందుగా బెల్లంకొండ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆనంద్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పెదకూరపాడు ఎమ్మెల్యేగా కొమ్మాలపాటి శ్రీధర్‌ను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుంజా గంగారావు, ఓర్చు రాంబాబు, గుడిసె కొండయ్య, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, శివ, బంగారయ్య, వెంకటేష్, పప్పు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పెదకూరపాడులో జయహో బీసీ సదస్సు

పెదూరపాడు, జనవరి 25 : పెదకూరపాడులో శుక్రవారం జయహో బీసీ సదస్సు జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొంటారని అన్నారు. ఈ జయహో బీసీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు.

ఆస్పత్రికి టీవీ బహుకరణ

సత్తెనపల్లి, జనవరి 25 : సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ గురువారం టీవీని బహూకరించారు. ఆస్పత్రిలో ఇప్పటికి 16 సీసీ కెమేరాలు ఉండగా అదనంగా మరో 34 సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు తెలిపారు. సీసీ కెమేరాలను వీక్షించటానికి టీవీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, ఏవో గంగా భవానీ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకరరావు

క్రోసూరు, జనవరి 25 : క్రోసూరు మండలంలో గురువారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. క్రోసూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రూ.55 లక్షలతో నిర్మించిన అదనపు భవనాన్ని ఆయన ప్రారంభించారు. బయ్యవరంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. బెల్లంకొండ నుంచి అమరావతి వరకు నిర్మాణమవుతున్న డబుల్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. క్రోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆయనతో పాటు ఎంపీపీ పెరుమాళ్ళపల్లి కోటయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ వెంకట రామిరెడ్డి, వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ షరీఫ్, షేక్ గఫూర్, గల్లా గురుపాధంతో పాటు అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

పెదకూరపాడు, జనవరి 25 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నతి స్థితికి చేరుకోవచ్చని పెదకూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాణి వెంకట రమణ అన్నారు. మండలంలోని పాటిబండ్ల ఆర్‌సీఎం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గురువారం రాయపూడి సెల్ఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకటేశ్వరరావు, రంగారాయుడు, రఘు నాయుడు సహకారంతో స్టడీ మెటీరియల్, నమూనా ప్రశ్నాపత్రాల పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రాయపూడి సాంబశివరావు, ఆర్‌సీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు కాసు నాగ భూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ది వినాయకునికి మకర తోరణం వితరణ



నకరికల్లు, జనవరి 25 : మండలంలోని కుంకలగుంట గ్రామంలో ఉన్న భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్ర స్వామి దేవాలయంలో ఉన్న వరసిద్ది వినాయక స్వామికి గ్రామానికి చెందిన వెలగమనేని శాయి బాబా అనురాధ దంపతులు తన్విత శ్రీ సాయి, నేతాజీ సాయి పవన్‌లు మకరణ తోరణాన్ని బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబా, అనురాధ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాసరచనలో విద్యార్థినికి బహుమతి

ముప్పాళ్ళ, జనవరి 25 : 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నరసరావుపేట లో జరిగిన వ్యాసరచన పోటీలలో మాదల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.సంధ్యారాణి మూడవ బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ మిరియా వెంకటేశ్వర్లు తెలిపారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ బీఎల్వోగా భార్గవ్

ముప్పాళ్ళ, జనవరి 25 : ఉత్తమ బీఎల్వోగా మండలంలోని గోళ్ళపాడు పంచాయతీ కార్యదర్శి కె.భార్గవ్‌ను ఎంపిక చేశారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా గురువారం భార్గవ్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తహసీల్దార్ ఎం.భవానీశంకర్, సచివాలయం సిబ్బంది భార్గవ్‌కు అభినందనలు తెలిపారు.

● రెంటచింతల, జనవరి 25 : గణతంత్ర వేడుకల సందర్భంగా మండలంలోని గోలి గ్రామ వీఆర్వో పాశం నాసరరెడ్డి కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా బెస్ట్ బీఎల్వో అవార్డును అందుకున్నారు. తహసీల్దార్ కె.పుల్లారావు, ఆర్‌ఐ కాంతారావు, వీఆర్వోలు రామకృష్ణ, పాపారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

స్వచ్ఛమైన పాలనకు ఓటే ఆయుధం

దుర్గి, జనవరి 25: స్వచ్ఛమైన పాలనకు ఓటే ఆయుధమని తహసీల్దార్ రమేష్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండాలన్నారు. అనంతరం వృద్ధులు మంగళగిరి సత్యనారాయణ, దుద్దుకూరి బక్కయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో ఫణీంద్రకుమార్, కోటేశ్వరరావు, అనిల్‌శాస్త్రి, చాట్ల ప్రకాష్, దుద్దుకూరి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్యశిబిరం

అమరావతి, జనవరి 25 : శంకర నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక శ్రీరామకృష్ణ హైస్కూల్‌లో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, కాపునాడు జిల్లా అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటసత్యనారాయణ తెలిపారు. ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మాచాయపాలెంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

బెల్లంకొండ, జనవరి 25 : బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయలక్ష్మి, సులోచన తెలిపారు. మొదటి రోజు అంగన్‌వాడీ కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహా నాయక్, సీనియర్ అధ్యాపకులు శారదాదేవి, రత్నకుమారి, సత్యప్రభ, వై.రమేష్ బాబు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవీ

ఎమ్మెల్యే బొల్లాకు కౌంట్ డౌన్ మొదలైంది: జీవీ

● బ్రహ్మనాయుడు స్వగ్రామంలో టీడీపీలోకి 25 కుటుంబాలు

వినుకొండ, జనవరి 25: వైసీపీ నియంత పాలనను వ్యతిరేకిస్తూ బొల్లా అహంకారానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వగ్రామమైన వేల్పూరు గ్రామం నుంచి వైసీపీకి చెందిన సుమారు 25 కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు గురువారం జీవీ ఆంజనేయులు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వేల్పూరు సెగ్మెంట్ 1 ఎంపీటీసీ లింగా శ్రీనివాసరావు, మాజీ వైస్ సర్పంచ్ మారాసు రామయ్య ఆధ్వర్యంలో దివ్యకోలు శ్రీనివాసరావు, సాధినేని వెంకటేశ్వర్లు (స్వామి), వేణుబాబు, కొండ్రు నాగేశ్వరరావు, బోయపాటి హనుమంతరావు, కాకాని వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావుతో పాటు గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారికి జీవీ ఆంజనేయులు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

బీసీల ద్రోహి జగన్: పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ

ఈపూరు, జనవరి 25: బీసీల ద్రోహి సీఎం జగన్మోహన్‌రెడ్డి అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు విమర్శించారు. మండల కేంద్రమైన ఈపూరులో గురువారం రాత్రి జయహో బీసీ సభ నిర్వహించారు. సభకు బీసీలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ వందల సంఖ్యలో జగన్ ప్రభుత్వం హత్య చేసిందన్నారు. బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, బి.రామయ్య, బి.సైదులు, ఎం.మురళీకృష్ణయాదవ్, వెంకట్, గోవిందరాజులు, కె.కోటేశ్వరరావు, ఎం.ఏడుకొండలు, మల్లయ్య, బ్రహ్మయ్య, జనసేన నియోజకవర్గం నాయకులు ఎన్.శ్రీనివాసరావు, కే.నాగశ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఆర్.జగ్గారావు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

నరసరావుపేట లీగల్, జనవరి 25: పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన యడ్ల అశోక్‌కుమార్ ఈ నెల 23న విషం సేవించి ఆత్మహత్యాయత్నించి, చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్టు మొదటి పట్టణ పోలీసులు తెలిపారు. ఈ నెల 23న మృతుడు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాత్రి 8గంటల సమయంలో పడిఉండగా గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియపరచగా వారు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. ఈ మేరకు మృతుని తండ్రి రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతుడు ప్రైవేట్ బస్సు డ్రైవర్ అని తరచూ మద్యం సేవించేవాడని ఆత్మహత్యకు కారణం తెలియలేదని పోలీసులు తెలిపారు.

14 మంది తిరుమల విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

నరసరావుపేట రూరల్, జనవరి 25: స్థానిక జొన్నలగడ్డలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 14 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా వెవీ నారాయణ తెలిపారు. బెంగుళూరుకు చెందిన టాప్ అకాడమీ ప్రతినిధులు గురువారం కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించగా, తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు 14మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికయిన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3,00,000/- అందుకోనున్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్‌ఛైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, కోశాధికారి దండా బ్రహ్మానందం అభినందించారు.

హత్యలతోనే వైసీపీ పాలన ప్రారంభం

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జనవరి 25: వైసీపీ 2019లో గెలిచాక నరసరావుపేటలో మొదటి వారంలోనే వరవకట్టలో పెద్దబాజీని హత్యచేసి పాలన ప్రారంభిస్తే, ఓడిన మరుసటి రోజు నుంచే వైసీపీ అరాచకాలపై పోరాటం ప్రారంభించానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చలవాడ అరవింద బాబు అన్నారు. గురువారం నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పెద్దబాజీ హత్యకు పూర్తి బాధ్యత ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిదే అన్నారు. అదేవిధంగా అలవాలలో వెన్నా బాలకోటిరెడ్డిని, వరవకట్టలో ఇబ్రహీమ్‌ను ఎమ్మెల్యే హత్య చేయించారని ఆరోపించారు. ఈ విధంగా నాలుగేళ్ల ఎనిమిది నెలలో ఎన్నో అక్రమ కేసులు పెట్టించారని, హత్యలు చేయించారన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యేగా ఉండి హత్యలు చేయించడం, దుర్మార్గాలు చేయించడం, గ్రామాలలో టీడీపీ కార్యకర్తలపై వందలమందిమీద కేసులు పెట్టించారన్నారు. గతంలో డాక్టర్ కోడెలగాని, కాసు గాని ఇటువంటి దుర్మార్గాలు చేయించలేదన్నారు. గంజాయి, గుట్కా, గోవా మద్యం, పేదలు తినే బియ్యాన్ని అక్రమ రవాణా మాఫియాతో కొన్ని వేలకోట్లు సంపాదించాడని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమించుకోవడం, కబ్జా చేయడం, దాదాపు 200ఎకరాల ప్రభుత్వ భూమి అమ్ముకొని దాదాపు రూ.వేయి కోట్లు సంపాదించాడన్నారు. పట్టణంలో దాదాపు వందమంది ఐపీ పెడితే, వారిని దగ్గరకు చేర్చుకొని, వాళ్ళ వద్ద రూ.30 లక్షలు, లేదా రూ.40 లక్షలు తీసుకుంటారని, కొంతమంది వద్ద దాదాపు రెండు, మూడు కోట్లు తీసుకున్న రోజులు ఉన్నాయన్నారు. ఈ విధంగా ఐపీ పెట్టిన వారికి అండగా ఉండి పోలీసులతో బెదిరించడంతో బాధిత కుటుంబాలు నాశనం అయిపోయాయన్నారు. మున్సిపాలిటీ ఆదాయం రూ.20కోట్లు వస్తే సగం ఆదాయం ఎమ్మెల్యే జేబులోకి వెళుతుందన్నారు. ఉప్పలపాడు వద్ద 200ఎకరాలు లేఅవుట్ వేస్తే 46ఎకరాలు ఎసైన్డ్ ల్యాండ్ ఉందని, దానిమీద కోర్టుకు వెళ్ళామని, వాటిని పార్కులు, గుడులు కోసం ఆక్రమించుకున్నామని సమాధానం చెప్పాడన్నారు, నిజం అయితే 46ఎకరాలు ప్రతిఎకరం రూ.5కోట్లకు అమ్ముకున్నారని అన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ రోజు దూరం అయ్యారని, దీనికి కారణం ఈ రోజు కుటుంబ పాలన జరుగుతుందన్నారు. అండగా ఉండి గెలిపించిన నాయకుల మీద ఈ రోజు ఎమ్మెల్యే దాడులు చేయిస్తున్నారని, అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, టీడీపీ నాయకులే కాదని, అతనికి ఎదురు తిరిగితే వైసీపీ నాయకులు, కార్యకర్తలు మీద దాడులు చేయిస్తున్నాడని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ దగ్గర ఉండి చేయించేది గోపిరెడ్డి శ్రీనివాసరేడ్డేనని విమర్శించారు. నరరావుపేట ఎంపీగాని, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి దూరం అయ్యారంటే అతని అవినీతి, అక్రమాలు, దుర్మార్గపాలన, అక్రమాస్తులు కారణం అన్నారు. ఎమ్మెల్యే దమ్ము, ధైర్యం ఉంటే కోటప్పకొండ దగ్గరకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. సమావేశంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ కడియం కోటిసుబ్బారావు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మాబు, కే గంగాధర్, కొల్లి వెంకటేశ్వర్లు, కాశీమ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలి: ఎంపీడీవో

శావల్యాపురం, జనవరి 25: భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఆనాడు దేశనాయకులు, అమరవీరులు చేసిన త్యాగాలను విద్యార్థులకు చిన్నతనం నుంచే ఉపాధ్యాయులు వివరించి వారిలో జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. శావల్యాపురంలోని శ్రీరామపబ్లిక్ స్కూల్లో 75వగణతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశనాయకుల వేషధారణలు ధరించి, జాతీయ పతాకాలతో గ్రామపురవీధులలో ర్యాలీని నిర్వహించి దేశభక్తి భావాన్ని చాటారు. ర్యాలీలో విద్యార్థులతో పాటు ఇన్‌చార్జి తహసీల్దార్ వేముల వెంకటనాగరాజు, వైస్‌ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, సీఐటీయూ నేత భువనగిరి వెంకటేశ్వర్లు, పాఠశాల కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చంద్, ప్రిన్సిపాల్ రత్నకుమారి, డైరెక్టర్ అజిత్ చంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేశ నాయకుల వేషధారణతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న గీతాంజలి విద్యార్థులు

గీతాంజలి పాఠశాలలో గణతంత్ర వేడుకలు

వినుకొండ, జనవరి 25: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో గణతంత్ర వేడుకలకు స్వాగతం పలుకుతూ గురువారం చిన్నారులు సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, సహచర బృందం భారతజాతికి రాజ్యాంగాన్ని అంకితం చేసిన జనవరి 26 ఎంతో పవిత్రమైన రోజు అని తెలిపారు. అనంతరం చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వై.ఎల్.కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్కంఠంగా నియోజకవర్గస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు

నరసరావుపేట రూరల్, జనవరి 25: మండలంలోని లింగంగుంట్లలోని శంకరభారతిపురం హైస్కూలులో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు క్షణం, క్షణం ఉత్కంఠంగా సాగాయి. గురువారం నిర్వహించిన ఫైనల్ పోటీలలో నరసరావుపేట రూరల్ మహిళల జట్టు కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఖోఖో పోటీలలో నరసరావుపేట రూరల్ పురుషుల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. కబడ్డీ పోటీలలో నరసరావుపేట అర్బన్ జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. వాలీబాల్ పోటీలలో నరసరావుపేట అర్బన్‌జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కన్వీనర్ ఝాన్సీరాణి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ కేవీ శివప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, శ్యామ్‌ప్రసాద్, విజయ, సుందరదాసు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

నాదెండ్ల, జనవరి 25: మండలంలోని గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నాదెండ్లలో ఎంపీపీ తలతోటి రాణి, జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, ఎంఈవో ఆంజనేయులు, ఏఎస్ఐ రమేష్‌లతో పాటు విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. క్విజ్ పోటీలు నిర్వహించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ సాహీన, హారిక, మహేశ్వరిలకు జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేశారు. వీరిని హెచ్‌ఎం కృష్ణా నాయక్, ఉపాధ్యాయుడు ఎన్ బాజీ బాబు తదితరులు అభినందించారు.

● శావల్యాపురం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండలంలోని 15 గ్రామపంచాయతీలలోని పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, బీఎల్వోలు, నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. బీఎల్వోలు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో కలసి ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. వేల్పూరులో టీడీపీ మండల నాయకులు బొల్లా పేరయ్య మాట్లాడుతూ ప్రజలంతా వజ్రాయుధం లాంటి ఓటుహక్కుతో సమర్థవంతులైన నాయకులను ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వో వీరవల్లి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఆళ్ళ యుగంధర్, టీడీపీనాయకులు దొడ్డా ఏడుకొండలు, పావులూరి శ్రీనివాసరావు, సూరాబత్తుని శ్రీరాములు పాల్గొన్నారు.

● యడ్లపాడు: మండల కేంద్రం యడ్లపాడు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లూథరన్ ఉన్నత పాఠశాల ఆవరణలో తహసీల్దార్ కుటుంబరావు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండలంలోని 59 పోలింగ్ స్టేషన్‌లలో బీఎల్‌వోలు ఓటరు డే దినోత్సవం సందర్భంగా గురువారం ఓటరు జాబితా ఓటర్లకు అందుబాటులో ఉంచి నూతన దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎండీవో టీ వీరభద్రాచారి నూజెండ్ల జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసరావులు ఓటర్లు, విద్యార్థులచే ఓటరు డే ప్రతిజ్ఞ చేయించారు.

విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక అలవర్చుకోవాలి: డీఎఫ్‌వో రామచంద్రరావు

నరసరావుపేట టౌన్, జనవరి 25: విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక, స్నేహాలు, అలవాట్లు ఏర్పర్చుకోవాలని పల్నాడు జిల్లా ఫారెస్ట్ అధికారి ఎన్.రామచంద్రరావు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలోని రావిపాడు రోడ్డులోఉన్న వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వాగ్దేవి జూనియర్ కళాశాల 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ తీసుకునే నిర్ణయాలను బట్టి విద్యార్థుల దశ మారుతుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ గొప్ప వారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా యువత ఆలోచన విధానంలో మార్పువస్తుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పోటు అచ్యుతరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ బార్ అండ్ రెస్టారెంట్‌పై దాడి

వినుకొండటౌన్, జనవరి 25: తన షాపుకు ఎదురుగా బిర్యాని పాయింట్‌ను తొలగించాలంటూ సంగమేశ్వర స్వీట్స్ షాపు యజమాని కృష్ణం శ్రీనివాసరావు, కృష్ణం రమేష్‌లు ఈ నెల 21వ తేదీన నరసరావుపేట రోడ్డులోని రాయల్ బార్ అండ్ రెస్టారెంట్‌పై దాడికి పాల్పడ్డారు. సంఘటనపై రాయల్‌బార్ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాసరావు, రమేష్‌లపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టీడీపీ నేత కుటుంబానికి ఆర్థిక సాయం

బొల్లాపల్లి, జనవరి 25: మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత బోయలపల్లి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు పేరూరుపాడు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో వీరయ్య భార్య వీరమ్మకు 50కేజీల బియ్యం, రూ.14వేలు నగదును పార్టీ నేతలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గంగినేని రమణయ్య గుర్రం నరసింహారావు, రావూరి నరసింహారావు, కాసరగడ్డ గోవిందరాజులు, రాచపల్లి ఏడుకొండలు ఉన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎస్ఎస్ఎన్ విద్యార్థి ఎంపిక

నరసరావుపేట టౌన్, జనవరి 25: జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎంఎం అంజనీ శాయిలక్ష్మి ఎంపిక అయిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాలలో ఈ నెల 21న జరిగిన ఏపీ స్టేట్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో అండర్-46 కేజీల విభాగంలో రజిత పతకం సాధించి, చత్తీస్‌గడ్‌లో ఫిబ్రవరి 2న జరిగే జాతీయ తైక్వాండో పోటీలలో రాష్ట్ర జట్టుకు ఎంపికైందన్నారు. అండర్-53 కేజీల విభాగంలో వీ తన్మయి కాంస్యపతకం సాధించిందన్నారు.

ఓబులరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల, జనవరి 25: మండలంలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వరికూటి ఓబులరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఓబులరెడ్డి అంతిమయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ట్రాక్టర్ నడిపారు.

చిలకలూరిపేటలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

చిలకలూరిపేట, జనవరి 25: పట్టణంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి జీ వసంతబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు తహసీల్దార్ జీ సుజాత, కమిషనర్ గోవిందరావు, నాదెండ్ల, యడ్లపాడు మండలాల అధికారులు, సంయుక్తంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. వినియోగ దారుల పరిరక్షణ ఫోరం వారు రూపొందించిన పోస్టర్‌ను ఈఆర్‌వో వసంత బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వినియోగ దారుల సంఘం జిల్లా నాయకులు మురికిపూడి ప్రసాదు, రవి నాయక్, బాబీ, విక్రమ్, టౌన్ ప్లానింగ్ అధికారి సునీత తదితరులు పాల్గొన్నారు. కాగా మద్దిరాలలోని జవహార్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎన్.నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు భాను ప్రసాదు, విశ్రాంత తెలుగు అధ్యాపకులు జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బొప్పూడిలోని జడ్పీ హైస్కూల్‌లో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.

విశ్రాంత ఉద్యోగుల నిరసన

చిలకలూరిపేట, జనవరి 25: విశ్రాంత ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా గురువారం పట్టణంలో వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద పెన్షనర్లపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ జీ సుజాతకు వినతిపత్రం అందజేశారు.

ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి మృతి

యడ్లపాడు, జనవరి 25: మండలంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. యడ్లపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి తిమ్మాపురం వద్ద జాతీయ రహదారి దాటుతుండగా గుంటూరు వైపు వెళ్లే కారు అతన్ని ఢీకొట్టింది. గాయపడ్డ అతన్ని 108 వాహన సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో వైద్యులకు తనపేరు సోమరాజు, తండ్రి లింగయ్య, గ్రామం గన్నవరం అని చెప్పాడు. గన్నవరం పేరుతో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లో పలు గ్రామాలు ఉన్నాయి. దీంతో పోలీసులకు మృతుడి అడ్రస్‌పై స్పష్టత రాలేదు. ఆచూకీ తెలిసిన వారు 9440796256కు ఫోన్ చేయాలని వారు తెలిపారు.

పసుమర్రులో విద్యార్థినులకు వంద బ్యాగ్‌ల పంపిణీ

చిలకలూరిపేట, జనవరి 25: చిలకలూరిపేట మండలం పసుమర్రులో మద్దికామయ్య జడ్పీ హైస్కూల్‌లో గురువారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్నర్ వీల్ క్లబ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇన్నర్ వీల్ జిల్లా 315 క్లబ్ ఐన చిలకలూరిపేట ఇన్నర్ వీల్ క్లబ్ వారు వంద స్కూల్ బ్యాగ్‌లను ఈ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

చిలకలూరిపేట అర్బన్, జనవరి 25: మండంలోని వేలూరులో గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మేడిద దామోదరరావు మరణించటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి మృతికి సానుభూతిని తెలియజేసి వారికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బడుగు జాకబ్‌రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్టా వేణు, కల్లూరి రామారావు, అరిగల కోటి, ముప్పా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

● ఇంటర్మీడియెట్ విద్యాధికారి నీలావతిదేవి

నరసరావుపేట టౌన్, జనవరి 25: రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి ఎం.నీలావతిదేవి అన్నారు. గురువారం కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాలలో జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ పాలడుగు శ్రీనివాసప్రసాదు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఎస్ఎస్ఎన్ కళాశాలలో జాతీయసేవాపథకం యూనిట్స్ తరఫున జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మల్లయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఆర్.వేణుమాధవ్, డాక్టర్ ఏ సరళాదేవి, అధ్యాపకులు డాక్టర్ ఐ.సదాశివరెడ్డి, డాక్టర్ వైఎస్‌జేపీ కుమారి, పీ రజనీకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ క్రాస్‌కంట్రీ పోటీలలో రన్నరప్‌గా కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు

నరసరావుపేట టౌన్, జనవరి 25: ఏఎన్‌యూ క్రాస్‌కంట్రీ పోటీలలో రన్నరప్‌గా కృష్ణవేణి డిగ్రీ కళాశాల మహిళ జట్టు నిలిచిందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. బాపట్ల జిల్లా ఖాజీపాలెంలో ఈ నెల 24న కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఏఎన్‌యూ అంతర కళాశాలల మహిళల క్రాస్ కంట్రీ పోటీలలో ఈ ఘనత సాధించారన్నారు. ఏఎన్‌యూ జట్టుకు కళాశాలకు చెందిన ఎం.శిరీష, ఎం.హేమలత, కే.విశాల, స్టాండ్‌బైగా బీ అలేఖ్య ఎంపికయ్యారని పీడీ ఈదర ఆదిబాబు అన్నారు. ఫిబ్రవరి 10న మహారాష్ట్రలో పర్భానీలో నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్‌కంట్రీ పోటీలలో పాల్గొంటారన్నారు. విద్యార్థులను కోచ్ మహమ్మద్, అధ్యాపకులు అభినందించారు.

విజయవాడ గణతంత్ర దినోత్సవానికి ఎస్ఎస్ఎన్ విద్యార్థులు

నరసరావుపేట టౌన్, జనవరి 25: విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మల్లయ్య గురువారం తెలిపారు. మడక పవన్, నిఖిలేశ్వర్, హేమంత్‌నాయక్, దుర్గసాయి ఎంపికైన వారిలో ఉన్నారన్నారు.